www.aksharadarbar.com
బుధవారం 08, మే 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :81 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

ఎన్నికల నిర్వహణకు

సర్వం సన్నద్ధం

04

వరంగల్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి ప్రావీణ్య

రెండు రోజులు

మద్యం దుకాణాలు బంద్

04

దుమారం

కాంగ్రెస్‌లో వివాదం రేపుతున్న చేరికల వ్యవహారం

- తాజాగా పరకాల నియోజకవర్గంలో ముదిరిన లొల్లి
- మంత్రి కొండా వర్సెస్ ఎమ్మెల్యే రేవూరి
- చేరికలపై మంత్రి, ఎమ్మెల్యే మధ్య రగడ
- వైరల్ అవుతున్న ఫోన్ సంభాషణ ఆడియో
- తడి బట్టలతో ఎంపీపీ సౌజన్య ఆలయం వద్ద ప్రమాణం
- పార్లమెంట్ ఎన్నికలవేళ హస్తం పార్టీలో కలకలం

కాంగ్రెస్ పార్టీలో చేరికల వ్యవహారం వివాదం రేపుతుంది. తాజాగా పరకాల శాసనసభ నియోజకవర్గంలో రాజకీయంగా కలకలం సృష్టించింది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మధ్య విభేదాలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో చేరికలపై మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి మధ్య చేరికలపై జరిగిన ఫోన్ సంభాషణ ఆడియో బయటకు వచ్చింది. ఆడియోలోని అంశాలపై పొలిటికల్ గా ఆసక్తికర చర్చ జరుగుతున్నది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొద్ది రోజుల నుంచి దుమారం రేపుతున్నాయి. నేతల మధ్య వివాదానికి దారి తీస్తున్నాయి. దీంతో ఆయా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు పెరిగిపోతుంది. ఇటీవల స్టేషన్ గణపురం నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు కొందరు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరుతుండటాన్ని స్థానిక హస్తం పార్టీ నేతలు కొందరు వ్యతిరేకించిన విషయం తెలిసిందే.

04

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి



బీజేపీని గెలిపించండి

అభివృద్ధిని చూసుకుంటా

- డబుల్ ఆర్ ట్యాక్స్ పేరిట కాంగ్రెస్ దోపిడి
- వసూలైన సొమ్ములో కొంత హైదరాబాద్ మరికొంత ఢిల్లీకి
- కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగానికి రక్షణ లేదు
- హైదరాబాదును ఎంఐఎంకు లీజుకి ఇచ్చిన కాంగ్రెస్, బీఆర్ఎస్
- తెర వెనుక ఆ రెండు పార్టీల మధ్య అవినీతిపై చీకటి ఒప్పందం
- గెలిచే స్థానాలను బూతద్దంలో చూసుకుంటున్న కాంగ్రెస్
- తెలంగాణలో అభివృద్ధి లేదు
- వికసిత్ భారత్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- తిమ్మాపూర్ సభలో ప్రధాని మోడీ

02

బీజేపీని గెలిపించండి అభివృద్ధిని చూసుకుంటానని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగానికి రక్షణ లేకుండా పోయిందని, రాజ్యాంగంలో లేని మతపరమైన రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రేపుతున్నారని ప్రధాని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ హైదరాబాదును ఎంఐఎంకు లీజుకు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబుల్ ఆర్ ట్యాక్స్ పేరిట కాంగ్రెస్ దోపిడికి పాల్పడుతున్నదని, ఇందులో కొంత హైదరాబాద్ కు, మరికొంత ఢిల్లీకి చేరవేస్తున్నారని విమర్శించారు. వరంగల్‌లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా

ప్రేమేందర్ రెడ్డి

నేడు నామినేషన్ దాఖలు

ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

వరంగల్ ఖమ్మం నల్గొండ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని పార్టీ ప్రకటించింది. గురువారం ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు.

03



నేడు రాజ్ నాథ్ సింగ్ పర్యటన

04

కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ఉదయం 8 గంటలకు ధర్మసాగర్ మండల కేంద్రంలో, ఉదయం 9.00 గంటలకు పెద్ద పెండ్యాలలో ఆయన బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించున్నారు. ఉదయం 10.00 తొర్రూర్ లో జరిగే బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు. సాయంత్రం 4 గంటలకు నడికూడలో, 5 గంటలకు పరకాల మండలం నాగారం గ్రామంలో పర్యటిస్తారు. 6 గంటలకు పరకాలలో రాజ్ నాథ్ సింగ్ ప్రచారం కార్యక్రమం జరగనుంది.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

హాజరైన ప్రజలు

బీజేపీని గెలిపించండి

అభివృద్ధిని నేను చూసుకుంటా

- ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట కాంగ్రెస్ దోపిడీ
- వసూలైన సొమ్ములో కొంత హైదరాబాద్ మరికొంత ఢిల్లీకి
- కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగానికి రక్షణ లేదు
- హైదరాబాదును ఎంఐఎంకు లీజుకి ఇచ్చిన కాంగ్రెస్, బీఆర్ఎస్
- తెర వెనుక ఆ రెండు పార్టీల మధ్య అవినీతిపై చీకటి ఒప్పందం
- గెలిచే స్థానాలను బూతద్దంలో చూసుకుంటున్న కాంగ్రెస్
- తెలంగాణలో అభివృద్ధి లేదు
- వికసిత్ భారత్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- తిమ్మాపూర్ సభలో ప్రధాని మోడీ

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

బీజేపీని గెలిపించండి అభివృద్ధిని నేను చూసుకుంటానని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగానికి రక్షణ లేకుండా పోయిందని, రాజ్యాంగంలో లేని మతపరమైన రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రేపుతున్నారని ప్రధాని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ హైదరాబాదును ఎంఐఎంకు లీజుకు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబుల్ ఆర్ ట్యాక్స్ పేరిట కాంగ్రెస్ దోపిడీకి పాల్పడుతున్నదని, ఇందులో కొంత హైదరాబాద్ కు, మరికొంత ఢిల్లీకి చేరవేస్తున్నారని విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను తగ్గిస్తూ ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. తెర వెనుక ఆ రెండు పార్టీల మధ్య అవినీతికి చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ తిమ్మాపూర్ లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. వికసిత భారత్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పీఎం నరేంద్ర మోడీ అన్నారు. భారతదేశ ప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కడ గెలుస్తుందో బూతద్దంలో వెతకాల్సిన పరిస్థితి వచ్చిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ముందుగా వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర స్వామిని ప్రధాని దర్శించుకున్నారు. కోడే మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్కడ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కు మద్దతుగా జరిగిన సభలో ప్రధాని ప్రసంగించారు. అనంతరం వరంగల్ శివారు తిమ్మాపూర్ లో వరంగల్, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థులు అరూరి రమేష్, సీతారాంనాయక్ కు మద్దతుగా నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు.

విజయం వైపు ఎన్డీఏ పయనం

దేశంలో ఏడు విడుతల్లో లోకసభ ఎన్నికలు జరుగుతుండగా, ఇప్పటికే మూడు విడుతలు పూర్తయ్యాయి. మూడో విడతలోనే ఎన్డీఏ విజయం వైపు పయనిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. కాంగ్రెస్ ఎక్కడ గెలుస్తుందో బూతద్దంలో వెతకాల్సిన పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. 40 ఏళ్ల క్రితం బీజేపీకి ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉండేవారని ఆ ఇద్దరు ఎంపీల్లో ఒకరు హనుమకొండ నుంచే గెలిచారని గుర్తుచేశారు. ఈ ప్రాంత ప్రజలను తమ పార్టీని ఎన్నటికీ మరవలేదని పేర్కొన్నారు. వరంగల్ ప్రజలు క్లిష్టసమయంలో ఎప్పుడూ బీజేపీకి మద్దతుగానే నిలిచారని ప్రధాని అన్నారు. ఈ ప్రాంతం కాకతీయుల విజయ గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు ఎంపీ అభ్యర్థులు ఆరూరి రమేష్, సీతారాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. వికసిత్ భారత్ కావాలని, భారతదేశ ప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అస్థిరత, అశాంతి, విపత్తులు నెలకొన్నాయని, భారత్ తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తే ప్రమాదం పొంచి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే మరోసారి బీజేపీకి ప్రజలు పట్టం కట్టాలని ప్రధాని కోరారు.

కాంగ్రెస్ పాలనలో పాపాలను ప్రజలు చూశారు

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పాపాలను ప్రజలు చూశారన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ.వేల కోట్ల కుంభకోణాలు వెలుగుచూశాయి. కాంగ్రెస్ హయాంలో బాంబు పేలుళ్లు వంటి ఘటనలు చూశాం. ఇండియా కూటమి ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులను తీసుకువస్తామని చెబుతోంది. ప్రతి పార్టీకి ఒక్కో ప్రధాని ఉంటే దేశం బాగుపడుతుందా అని ప్రశ్నించారు. రైతుల రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ మోసగించిందని విమర్శించారు. ఇప్పుడేమో ఆగస్టు 15 లోగా రైతు రుణాలు మాఫీ చేస్తామని చెబుతోంది. లోక్సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ చేతులెత్తేయాలని చూస్తోందని ఆరోపించారు. అమరవీరులకు పింఛన్ల హామీని కాంగ్రెస్ నెరవేర్చిందా అని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ నెరవేర్చిందా? విద్యుత్ కోతలతో ప్రజలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. విశ్వాస ఘాతుకానికి పాల్పడిన కాంగ్రెస్ ప్రజలకు మేలు చేస్తుందా అని ప్రధాని ప్రశ్నించారు. కాంగ్రెస్ వచ్చాక ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిపోయిందని ప్రధాన నరేంద్ర మోడీ అన్నారు. తెలంగాణ ప్రజల డబ్బులు ఎక్కడికి వెళ్తోందని ప్రశ్నించారు. ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట ప్రజల సొమ్ము దోపిడీకి గురవుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగానికి ఎలాంటి రక్షణ లేదని అన్నారు. మతపరంగా రిజర్వేషన్లు ఇవ్వకూడదని రాజ్యాంగంలో స్పష్టంగా ఉందని, కర్ణాటకలో బీసీల రిజర్వేషన్లకు కోతపెట్టి ముస్లింలకు ఇచ్చారని మండిపడ్డారు. ఎస్సీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ వెనకడుగు వేసిందని, ఎస్సీలకు రిజర్వేషన్ల విషయంలో తాను ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తానని మోడీ హామీ ఇచ్చారు. తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ మంజూరు చేశామని వెల్లడించారు. అభివృద్ధిని అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు.

బీజేపీ వచ్చాక దళితుడు రామ్ నాథ్ కోవింద్ ను రాష్ట్రపతిగా చేశాం. రెండోసారి వచ్చాక ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేశాం. ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును కాంగ్రెస్ వ్యతిరేకించింది. చాలా మంది ప్రజల శరీర రంగు నలుపు ఉంటుంది. శ్రీకృష్ణుడి రంగు కూడా నలుపు అని గుర్తించాలి. ద్రౌపది ముర్మును ఓడించాలని కాంగ్రెస్ యత్నించింది. దేశాన్ని ఎటువైపు తీసుకెళ్లాలని కాంగ్రెస్ చూస్తోంది. శరీర రంగు ఆధారంగా యోగ్యత నిర్ణయిస్తారా?. ఇలా దేశ ప్రజలను అవమానించాలని అనుకుంటున్నారా? శరీర రంగు ఆధారంగా అవమానించాలని చూస్తే నేను ఎన్నటికీ సహించనని ప్రధాని మండిపడ్డారు. బీఆర్ఎస్ 2014లో అధికారంలో వచ్చాక దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని ఇచ్చిన హామీని విస్మరించి దళితులను కేసీఆర్ అవమానించారన్నారు. దళిత బంధు పేరిట అవినీతికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలోనూ బీఆర్ఎస్ తీరును ఎండగట్టారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కాంగ్రెస్ లో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

అక్షర దర్బార్, దుగ్గొండి : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని బంధంపల్లి, రేబల్లె గ్రామాల నుంచి 40 కుటుంబాలు క్లస్టర్ ఇన్చార్జీలు మట్ట రాజు, గాదం రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరు కిరణ్ రెడ్డి, ఒలిగే నర్సింగరావు, నాయకులు మట్ట రాజ, గాదం రమేష్, కొత్తకొండ మొగిలి, కొత్తకొండ రవివర్మ, మాదారపు కన్నయ్య, అసాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్ఎస్ సాధించిన గుంటూరుపల్లి వాసి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : చిట్యాల మండలం గుంటూరుపల్లి గ్రామానికి చెందిన మన్నెం వాసు భూలక్ష్మి దంపతుల కుమారుడు మన్నెం అజయ్ కుమార్ బుధవారం వెలువడిన సివిల్స్ ఫలితాల్లో 44వ ర్యాంక్ సాధించారు. దీంతో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ ను గుంటూరుపల్లి ప్రజలు అభినందించారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం..

కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు


కమలాపురంలో ప్రచారం చేస్తున్న రవీందర్ రావు

అక్షర దర్బార్ నర్సంపేట : రాజ్యాంగం రక్షించబడాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు అన్నారు. బుధవారం మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోరుతూ మండలంలోని కమలాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేవుళ్ల పేరు చెప్పి మత కలహాలు సృష్టిస్తోందని, రాజకీయం కోసం దేవుళ్లను వాడుకోవటం దుర్మార్గమైన చర్యన్నారు. కార్యక్రమంలో నాయకులు ముత్తినేని వెంకన్న, కంచు రవి, కంచర్ల వెంకన్న, సారంగం, సోమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘోర ప్రమాదం..

- అపార్ట్ మెంట్ గోడ కూలీ ఏడుగురు మృతి
- హైదరాబాద్ బాచుపల్లిలో ఘటన
- మృతుల్లో నాలుగేళ్ల చిన్నారి

అక్షర దర్బార్, హైదరాబాద్ : హైదరాబాద్ లో మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కుండపోత వర్షం కురిసింది. అకాల వర్షానికి బాచుపల్లిలో నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్ గోడ కూలింది. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు గొడ కింద చిక్కుకుని మృతి చెందారు. మృతులు ఒడిశా, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాలకు చెందిన వలస కూలీలుగా గుర్తించారు. మృతులు తిరుపతి (20), శంకర్ (22), రాజు (25), ఖుషి రామ్ యాదవ్ (34), గీత (32), హిమాన్షు (4) గా పోలీసులు గుర్తించారు. మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మరికొందరు గాయపడ్డారు.

ఎన్నికల కోడ్ అతిక్రమించొద్దు

సీఐ నరేష్ కుమార్

మాట్లాడుతున్న సీఐ నరేష్ కుమార్

అక్షరదర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో అన్ని పొలిటికల్ పార్టీల నాయకులతో బుధవారం సీఐ నరేష్ కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అనుసరించి తమ తమ పార్టీ కార్యకలాపాలు నిర్వహించుకోవాలని, ఎన్నికల కోడ్ అతిక్రమించి ప్రవర్తించొద్దని సూచించారు. అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్న పోలీసులు, కేంద్ర బలగాలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు, కొంపల్లి గ్రామాల్లో సీఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలీసులు ఎల్లవేళలా ప్రజల కోసం పనిచేస్తారని అన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఎస్సైలు సుధాకర్, ప్రసాద్, బీఎస్ఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

- నేడు నామినేషన్ దాఖలు
- ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : వరంగల్–ఖమ్మం–నల్గొండ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని పార్టీ ప్రకటించింది. గురువారం ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలవడంతో ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గత ఎమ్మెల్సీ ఎన్నికల్లోను పోటీ చేశారు. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న బరిలో నిలిచారు. మల్లన్న కూడా గత ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పొందారు. ఇప్పటికే ఆయన నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ నాయకత్వం ఆయనకు బీ ఫాం సైతం అందజేసింది. బీఆర్ఎస్ నుంచి రాకేష్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ఆయన పేరును పార్టీ నాయకత్వం ఇప్పటికే ఖరారు చేసింది. ఈనెల 2న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన విషయం తెలిసిందే. ఈనెల 9వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. 10న నామినేషన్ల పరిశీలన, 13వరకు ఉపసంహరణలకు గడువు ఇచ్చారు. ఈనెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుంది. వచ్చే నెల 5న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు తేలిపోవడంతో ఎవరికి వారు ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు.

నగదు పట్టుకున్న పోలీసులు

భూపాలపల్లిలో నగదు పట్టివేత

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద బుధవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఒక వ్యక్తి రూ.1,10,080 తీసుకువెళ్తుండగా ఆ డబ్బులను సీజ్ చేసి ఎలక్షన్ అధికారులకు అప్పగించినట్లు భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎవరైనా రూ. యాభై వేలకు మించి నగదు తరలించొద్దని సూచించారు. సరైన పత్రాలు లేకుండా నగదు తరలిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగింపు..

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10 వరకు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం తెలిపారు. ఈ నెల 8 వరకే పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి చివరి తేదీ కాగా మే 10 వరకు పొడిగిస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని కోరారు.

దుమారం..!

కాంగ్రెస్‌లో వివాదం రేపుతున్న చేరికల వ్యవహారం

- తాజాగా పరకాల నియోజకవర్గంలో ముదిరిన లొల్లి
- మంత్రి కొండా వర్సెస్ ఎమ్మెల్యే రేవూరి
- చేరికలపై మంత్రి ఎమ్మెల్యే మధ్య వివాదం
- వైరల్ అవుతున్న ఫోన్ సంభాషణ ఆడియో
- తడి బట్టలతో ఎంపీపీ సౌజన్య ఆలయం వద్ద ప్రమాణం
- పార్లమెంట్ ఎన్నికలవేళ హస్తం పార్టీలో కలకలం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

కాంగ్రెస్ పార్టీలో చేరికల వ్యవహారం వివాదం రేపుతుంది. తాజాగా పరకాల శాసనసభ నియోజకవర్గంలో రాజకీయంగా కలకలం సృష్టించింది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మధ్య విభేదాలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో చేరికలపై మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి మధ్య చేరికలపై జరిగిన ఫోన్ సంభాషణ ఆడియో బయటకు వచ్చింది. ఆడియోలోని అంశాలపై పొలిటికల్‌గా ఆసక్తికర చర్చ జరుగుతుంది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొద్ది రోజుల నుంచి దుమారం రేపుతున్నాయి. నేతల మధ్య వివాదానికి దారి తీస్తున్నాయి. దీంతో ఆయా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు పెరిగిపోతుంది. ఇటీవల స్టేషన్ గణపురం నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు కొందరు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరుతుండటాన్ని స్థానిక హస్తం పార్టీ నేతలు కొందరు వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తమ సమక్షంలోనే ఇరువర్గాలు గొడవ పడడంతో స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య సమావేశం నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత వర్ధన్నపేట, వరంగల్ తూర్పు తదితర నియోజకవర్గాల్లో కూడా బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరటంపై హస్తం పార్టీలోని పాత కేడర్ వ్యతిరేకించింది. ఈ క్రమంలో పార్టీ సమావేశాల్లో గొడవలు జరిగాయి. ముఖ్యంగా కాంగ్రెస్ లోని పాత కేర్ చేరికలను తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. అయినా పార్టీ అధిష్టానం ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో కొన్ని నియోజకవర్గాల్లో ముఖ్య నేతలకు కొందరి చేరికలు సమస్యగా మారుతున్నాయి. కొద్దిరోజుల క్రితం వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరటం పట్ల వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని హస్తం పార్టీ కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. ఏకంగా మేయర్ సుధారాణిపై అవిశ్వాసం పెడతామని కూడా ప్రకటించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొండా సురేఖకు కనీసం సమాచారం ఇవ్వకుండానే మేయర్ గుండు సుధారాణిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవటాన్ని తప్పుపడుతున్నట్లు చెప్పారు. ఇలా వివిధ నియోజకవర్గాల్లో చేరికల వల్ల కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త కేడర్ మధ్య లొల్లి నడుస్తుంది. విభేదాల వల్ల పార్టీలో గ్రూపులు, వర్గ పోరు పెరుగుతుంది.

పరకాల నియోజకవర్గంలో...

పరకాల శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు రోజురోజుకీ పెరుగుతున్నట్లు కనపడుతుంది. ఇటీవల పరకాలలో పార్లమెంటు ఎన్నికల పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయగా కొండా వర్గీయులు తమకు పార్టీలో గుర్తింపు, ప్రాధాన్యం ఇవ్వడం లేదని నిరసన వ్యక్తం చేసి ఆందోళనకు దిగారు. ఈ గొడవతో పార్టీలో గ్రూపుల మధ్య పోరు ముదిరినట్లు స్పష్టమైంది. తాజాగా చేరికల వ్యవహారం ఈ నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య విభేదాలను బహిర్గతం చేసింది. ఇక్కడ గీసుకొండ మండలానికి చెందిన వైస్ ఎంపీపీ రదం శ్రావ్య భర్త రదం భరత్ కొండా దంపతుల అనుచరుడు. భరత్ పై కొద్ది రోజుల క్రితం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు నమోదు అయింది. కాంగ్రెస్ లో భరత్ చేరిక విషయమై మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి మధ్య మంగళవారం ఫోన్ సంభాషణ జరిగినట్లు ఆడియో బయటకు వచ్చింది. భరత్‌ను కాంగ్రెస్ లో కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడానికి అభ్యంతరం ఏమిటని మంత్రి సురేఖ అడుగగా స్థానిక ఎంపీపీ సౌజన్యతో పాటు మరికొందరు భరత్ చేరికను వ్యతిరేకిస్తున్నరని రేవూరి పేర్కొన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా సౌజన్య పార్టీకి విధేయురాలేమీ కాదని, ఆమె తోపాటు కాంగ్రెస్ పార్టీ నేత వెంకట్రామిరెడ్డి కూడా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో కుమ్మక్కైన వారేనని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించినట్లు ఆడియో ద్వారా తెలుస్తుంది. తమకు ఇష్టం లేకపోయినా మేయర్ గుండు సుధారాణిని మీరు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదా అని మంత్రి ప్రస్తావించినట్లు సమాచారం. గీసుకొండ తమ సొంత మండలం అని పేర్కొన్న మంత్రి ఇక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజ్ కుమార్ ను కాంగ్రెస్లో చేర్చుకోవాలని ప్రతిపాదనపై అభ్యంతరం తెలిపినట్లు సమాచారం. అయితే రాజ్ కుమార్ నేడో రేపో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీకి చెందిన గీసుకొండ ఎంపీపీ సౌజన్య తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదని తడిబట్టలతో బుధవారం ఓ ఆలయం వద్ద ప్రమాణం చేశారు. గీసుకొండ మండలం కేంద్రంగా మంత్రి సురేఖ, ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మధ్య రాజకీయ వైరం నడుస్తున్నట్లు స్పష్టం అవుతుంది. పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సమీపించిన తరుణంలో చోటు చేసుకున్న ఈ పరిస్థితి ఎటు దారి తీయనుందనేది రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

నేడు ఉమ్మడి జిల్లాలో
రాజనాథ్ సింగ్ పర్యటన

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ఉదయం 8 గంటలకు ధర్మసాగర్ మండల కేంద్రంలో, ఉదయం 9 గంటలకు పెద్ద పెండ్యాలలో ఆయన బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు తొర్రూర్ లో జరిగే బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు. సాయంత్రం 4 గంటలకు నడికూడలో, 5 గంటలకు పరకాల మండలం నాగారం గ్రామంలో పర్యటిస్తారు. 6 గంటలకు పరకాలలో రాజ్ నాథ్ సింగ్ ప్రచారం కార్యక్రమం జరగనుంది.

పోస్టల్ బ్యాలెట్ల గడువు పొడిగింపు

రిటర్నింగ్ అధికారిణి పి. ప్రావీణ్య

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: పోస్టల్ బ్యాలెట్ల గడువును ఈ నెల 10 వరకు పెంచుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో జారీ చేసిన 12,710 పోస్టల్ బ్యాలెట్లలో ఇప్పటికి 9,544 మంది బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటర్లు ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 10 లోగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు.

ఏనుమాముల మార్కెట్ కు 6 రోజులు సెలవు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : ఈనెల 10నుంచి 15వ తేదీ వరకు ఏనుమాముల మార్కెట్ కు సెలవు ఉంటుందని మార్కెట్ కార్యదర్శి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో మార్కెట్ లో ఏర్పాట్లు జరుగుతున్న దృష్ట్యా ఆరు రోజుల పాటు సెలవు ఉంటుందని రైతులు గుర్తించాలని పేర్కొన్నారు. తిరిగి ఈనెల 16న క్రయ విక్రయాలు పున:ప్రారంభమవుతాయని కార్యదర్శి వివరించారు.

రెండు రోజులు మద్యం దుకాణాలు బంద్

అక్షర దర్బార్, హైదరాబాద్ : లోకసభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో 48గంటల పాటు మద్యం షాపులు మూతపడనున్నాయి. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా నాలుగో విడతగా ఈ నెల 13న తెలంగాణలో పోలింగ్ జరుగనుంది. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో తెలంగాణలో 48గంటల పాటు మద్యం దుఖానాలు మూతపడనున్నాయి. పోలింగ్‌కు ముందు అంటే మే 11న సాయంత్రం 6గంటల నుంచి మే 13వ తేదీ సాయంత్రం 6గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు మూసివేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అలాగే కౌంటింగ్ జరిగే జూన్ 4వ తేదీన కూడా వైన్స్ షాపులు మూసివేయాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా ఆ పార్టీ నేతలు బుధవారం ప్రచారం నిర్వహించారు. 11 వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రహత్ పర్వీన్ ఆధ్వర్యంలో పాపయ్యపేట్, రాజీవ్ కాలనీ, పోతనగర్, గణేష్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ఓట్లు అడిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ జమీరుద్దీన్, గ్రేటర్ సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ ఖాజా పాషా, సీనియర్ నాయకులు మహమ్మద్ రబ్బానీ భాయ్, కదారి అశోక్, మహమ్మద్ అబ్దుల్ రజాక్, మహమ్మద్ బషీర్, కార్తీక్, సంతోష్, సాయి, బరిగల శివ, మహమ్మద్ అమీర్, చంద్రమౌళి, శ్రీధర్, మహమ్మద్ అర్బాజ్, మహమ్మద్ చాంద్, మహమ్మద్ రియాజ్, మహమ్మద్ ఖాజా భాయ్, బొల్లం యశ్వంత్, మహమ్మద్ ఇసాక్ , రత్నబ్రహ్మం, గౌస్, మహమ్మద్ చాంద్, రాజు రుద్ర, మహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సర్వం సన్నద్ధం

వరంగల్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి ప్రావీణ్య

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : మే 13న ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సర్వసన్నద్ధం కావాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులతో ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని, ఎక్కడైనా పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కు 72 గంటల ముందు పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. ప్రతి నియోజకవర్గంలో బీఎల్వోల ద్వారా ఓటర్ల సమాచార స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలన్నారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పార్కింగ్ ప్రణాళికబద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యారాణి, సహాయ రిటర్నింగ్ అధికారులు రోహిత్ సింగ్, వెంకన్న, నారాయణ, వెంకటేష్, సీదమ్ దత్తు, మంగీలాల్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య